# టమాట ధర ఢమాల్..!

## – కిలో ధర రూ.4 రూపాయలే



తలకొండపల్లి మార్చ్03 (ప్రజాజ్యోతి):ఆరుగాలం కష్టపడి,అప్పులు చేసి పండించిన పంట చేతికి వచ్చే సరికి రైతన్నల ఆశలు అడియాసలయ్యాయి.ఒకప్పుడు కిలో వంద రూపాయల ధర పలికిన టమాట,నేడు కేవలం రూ. 4కే పడిపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు.కనీసం కోత ఖర్చులకు కూడా డబ్బు రాక,పండించిన పంటను పొలాల్లోనే వదిలేసి,తిరిగి నాగలితో దున్నేయాల్సిన దుస్థితి నెలకొంది.టమాట బాక్స్‌కు మార్కెట్‌లో ధర రూ.100 చొప్పున పలుకుతుంది.గతంలో అదే బాక్స్‌కు రూ.800 నుంచి రూ.వెయ్యి వరకు ధర వచ్చేదని రైతులు చెబుతున్నారు.ప్రస్తుతం పంట తెంపి అమ్మితే కూలీలకు సరిపడా డబ్బు కూడా రావడం లేదని ఆవేదన

3లో..


జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
బుధవారం 4, మార్చి 2026 | www.prajajyothinews.com | పేజీలు :10



# తీరొక్క రంగులతో ...

# హోలీ కేలి

- రంగుల పండుగ.. రంగుల మయమైన పిల్లలు పెద్దలు
- సోదర భావానికి ప్రతీక హోలీ సంబరాలు



## ఆసుపత్రిలో చోరీ కేసును ఛేదించిన మియాపూర్ పోలీసులు

- 7 తులాల బంగారం రికవరీ

### నిరుపేదల ఇండ్లను కూల్చివేయడం

# కాంగ్రెస్ ప్రభుత్వానికి పరిపాటిగా మారింది

### భయాందోళనకు గురికోవద్దని ప్రజలకు భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి, మార్చి 03 (ప్రజా జ్యోతి) :కూకట్ పల్లి నియోజకవర్గం, అల్లా పూర్ డివిజన్ లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ సబిహా గోసుద్దీన్ తో కలసి పర్వత నగర్ ప్రజల పిలుపు మేరకు పర్వత నగర్ లో సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్వత్ నగర్ 1007 సర్వే నంబర్ లో ఎంతో కాలం కిందట ప్రభుత్వ అనుమతులతో ఇళ్లు నిర్మించుకున్న వారిని కొందరు వ్యక్తులు కోర్టు ఉత్తర్వుల పేరుతో నోటీసులు ఇస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ప్రజలు ఎవరు భయపడొద్దని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు భరోసా ఇచ్చారు. పేద ప్రజల ఇళ్లను లాక్కోవడం, పేదల ఇళ్లను ఏదో ఒక కారణం చెప్పి కూల్చివేయడం ఈ ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని విమర్శించారు. పర్వత్ నగర్ లో స్థలాలను గుంజుకునేందుకు కొందరు చేస్తున్న కుట్రలకు ఎవరు భయాందోళనకు గురికావద్దని సూచించారు. పర్వత్ నగర్

3లో..

## చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకుల కుటుంబాన్ని పరామర్శించిన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

3లో..



# ఒకే ఊరు బిడ్డలు.. వేర్వేరు ప్రజాప్రతినిధుల హోదాలు



**తలకొండపల్లి మార్చ్03 (ప్రజాజ్యోతి):** ఒకే ఊరు బిడ్డలు..వేర్వేరు ప్రజాప్రతినిధుల హోదాలు ఒకరు తలకొండపల్లి మండల పరిధిలోని జూలపల్లి సర్పంచ్ మరొకరు షాద్‌నగర్ 18వ వార్డు కౌన్సిలర్ వీరు ఇద్దరు తలకొండపల్లి మండల పరిధిలోని జూలపల్లి గ్రామానికి చెందిన వ్యక్తులు.ప్రజాప్రతినిధుల హోదాల్లో మంగళవారం భేటీ అయ్యారు.ఈ సందర్భంగా ఆనంద వ్యక్తం చేస్తూ శాలువాతో సన్మానించి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేశారు.జూలపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్,షాద్‌నగర్ 18వ వార్డు కౌన్సిలర్ సంతోషీబాయిని షాద్‌నగర్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు.సొంత ఊరిపై మమకారం,గ్రామాభివృద్ధిపై,ఆకాంక్షతో ఇద్దరు ప్రజా ప్రతినిధులు ఒకచోట చేరి పలు కీలక అంశాలపై చర్చించినట్లు తెలిపారు.షాద్‌నగర్ మున్సిపాలిటీ 18వ వార్డు కౌన్సిలర్‌గా ఘన విజయం సాధించిన సంతోషీబాయి చందులాల్‌ను,జూలపల్లి గ్రామ సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు.కౌన్సిలర్ సంతోషీబాయి చందులాల్ మూలాలన్నీ జూలపల్లి గ్రామంలోనే ఉన్నాయని సర్పంచ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు శివ లాల్,చిలుకుల వెంకటేష్ ప్రజాపతి,మట్ట బాలకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాల నుంచి విముక్తి పొందిన కూకట్ పల్లి

**-నల్లచెరువులో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్**

**- కూకట్ పల్లి కి కొత్త అందం... సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా త్వరలో నల్లచెరువు ప్రారంభం**




**కూకట్ పల్లి, మార్చి 03 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గంలోని నల్ల చెరువు అభివృద్ధి కార్యక్రమాలను టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హైడ్రా అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం నల్లచెరువును కబ్జాల నుంచి విముక్తి చేసి, అందమైన పార్కుగా తీర్చిదిద్దడం మా కాంగ్రెస్ ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం. అభివృద్ధి అంటే కేవలం మాటలు కాదు... ప్రజల హృదయాల్లో మార్పు తీసుకురావడం" అని భావోద్వేగంగా పేర్కొన్నారు. అభివృద్ధి పనులు త్వరితగతిన, నాణ్యతతో పూర్తి చేయాలని హైడ్రా అధికారులను ఆదేశించిన ఆయన, పార్కులో నడుస్తున్న పాదచారులతో మమేకమై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. "ఇప్పుడు ఈ ప్రదేశం ఎంతో అందంగా మారింది... మా పిల్లలు, మనవళ్లు సంతోషంగా గడుపుతున్నారు" అంటూ స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులు ఈ అభివృద్ధిపై హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, బండి రమేష్ కి, హైడ్రా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. "కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటేనే ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది" అని వారు స్పష్టం చేశారు.బండి రమేష్ మాట్లాడుతూ, హైడ్రా ద్వారా నల్ల చెరువు మాత్రమే కాకుండా రంగదాముని చెరువు, సున్నం చెరువు, బోయిన్ చెరువులను కూడా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. కూకట్ పల్లి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని చెప్పారు. ఎఫ్టీఎల్ బాధితులు తమ సమస్యలను వివరించగా, సరైన పత్రాలు సమర్పించిన టిడిఆర్ జారీ చేయించే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. "ప్రజల పక్షాన నిలబడటం కాంగ్రెస్ పార్టీ ధర్మం... ప్రజల న్యాయం సాధించే వరకు మా పోరాటం ఆగదు" అని స్పష్టం చేశారు. హైదరాబాద్ మహానగర ప్రాంతం కూకట్ పల్లి లో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో హైడ్రా సహకారంతో నల్ల చెరువును కబ్జాల నుంచి కాపాడి, మధ్యలో నీటి సోయగంతో పాటు, ఎఫ్టిఎల్ పరిధిలోని కొంతమంది రైతుల తోడ్పడుతో చుట్టూ పచ్చని, ప్రశాంతమైన వాతావరణాన్ని ప్రజలకు అందించడం అభినందనీయమని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకుడు గాదె శివ అన్నారు. ఈ కార్యక్రమంలో హైడ్రా అధికారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టిపిసిసి సెక్రటరీ గాలి బాలాజీ, లక్ష్మయ్య, జివిఆర్, శేరి సతీష్ రెడ్డి, దేశాల్, సంజీవరావు, గూడుపు నాగరాజు, సాధు ప్రతాపరెడ్డి, రంగమోహన్, కొండల్ రెడ్డి, రాజేందర్, పిడికిడి గోపాల్ చౌదరి, గోవింద్ గౌడ్, బాబు, కృష్ణ రాజ్ పుత్, మేకల సుదర్శన్, రవీందర్, రవి, వెంకటేష్, శ్రవణ్, వరుణ్, కాంగ్రెస్ పార్టీ లోకల్ నాయకులు, శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



# హెచ్ఏఎల్ హైదరాబాద్‌లో ఘనంగా జాతీయ భద్రతా వారోత్సవాలు

**- భద్రతా అవగాహన ర్యాలీ ప్రారంభం**

**బాలానగర్, మార్చి 03 (ప్రజా జ్యోతి) :**సాధారణంగా ప్రతియేటా పరిశరమల్లో మార్చి 4న మొదలై మార్చి 10 వరకు జాతీయ భద్రతా వారోత్సవాలు జరుపుకుంటారు. పారిశ్రామిక రంగంలో భద్రతా సంస్కృతిని బలోపేతం చేయడమే లక్ష్యంగా, హైదరాబాద్‌లోని హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్) ఏవియానిక్స్ డివిజన్‌లో 'జాతీయ భద్రతా వారోత్సవాలు' ఘనంగా ప్రారంభమయ్యాయి. తెలంగాణ ఫ్యాక్టరీల విభాగం ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ వేడుకల్లో భాగంగా ఉద్యోగులు, కార్మికులలో అవగాహన కల్పించేందుకు భారీ భద్రతా ర్యాలీని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏవియానిక్స్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దేవళ్ల రామమోహన రావు, జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "భద్రత అనేది కేవలం నిబంధన మాత్రమే కాదు, అది ఒక జీవన విధానం" అని నొక్కి చెప్పారు. 2026 జాతీయ భద్రతా వారోత్సవాల ఇతివృత్తం 'భద్రతను పెంపొందించడానికి ప్రజలను నిమగ్నం చేయండి, అవగాహన కల్పించండి, శక్తివంతం చేయండి' అనే నినాదంతో ప్రతి ఒక్కరూ పని చేయాలి," అని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఏఎల్ ఉన్నతాధికారులు ప్రాజెక్ట్స్ చీఫ్ ఏవి మురళీ కృష్ణ, కమిటీ అఫ్




మానేజ్మెంట్ సభ్యులు, భద్రతా కమిటీ ప్రతినిధులు, సాంకేతిక సేవల విభాగం అధికారులు, హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు, యూనియన్ ప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. కేవలం ప్రారంభోత్సవంతోనే కాకుండా, భద్రతపై అవగాహనను మరింత విస్తృతం చేసేందుకు మార్చి 10 వరకు హెచ్ఏఎల్ యాజమాన్యం వివిధ రకాల కార్యక్రమాలను రూపొందించింది. ఇందులో భాగంగా ఉద్యోగులకు భద్రతపై శిక్షణ తరగతులు, అవగాహన సదస్సులు నిర్వహించనున్నారు.

## ఘనంగా యువ నాయకుని జన్మదిన వేడుకలు



**తలకొండపల్లి మార్చ్03 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని మెదక్‌పల్లి గ్రామానికి చెందిన తిరుమని నరేష్ గౌడ్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేకంగా తయారు చేయించిన కేక్‌ను నరేష్‌తో కట్ చేయించి ఆయనను శాలువాతో సన్మానించి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుధాకర్ రెడ్డి,విష్ణు గౌడ్,నరేందర్,నరేష్ తదితరులు ఉన్నారు.

## సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలో ఘనంగా హోలీ పండుగ



**కూకట్ పల్లి, మార్చి 03 (ప్రజా జ్యోతి) :**సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో హోలీ పండుగను విద్యార్థులు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో విద్యార్థినులు, విద్యార్థులు, ఏబీవీపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందంగా హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హోలీ పండుగ హిందూ సంప్రదాయాలలో ప్రత్యేక స్థానం కలిగినది. ప్రహ్లాదుడు భక్తి, హోలిక దహనం ద్వారా చెడుపై మంచికి కలిగిన విజయాన్ని సూచించే ఈ పండుగ, సత్యం--ధర్మం ఎల్లప్పుడూ గెలుస్తాయనే సందేశాన్ని ఇస్తుంది. వసంత ఋతువు ఆరంభాన్ని సూచించే హోలీ, మనుషుల మధ్య భేదాలను తొలగించి స్నేహం, ప్రేమ, ఐక్యతను పెంపొందించే సామాజిక పండుగగా భావిస్తారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ భరత్ మాట్లాడుతూ యువత దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. "యువశక్తి దేశశక్తి" అనే నినాదంతో విద్యార్థులు చదువుతో పాటు సమాజ సేవలో ముందుండాలని సూచించారు.స్వామి వివేకానంద యువతకు ఇచ్చిన సందేశాన్ని కూడా ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఆయన చెప్పినట్లుగా "ఉత్తిష్ఠత జాగ్రత ప్రాప్య వరాన్నిబోధత" (లేచి నిలబడి, లక్ష్యం సాధించే వరకు ఆగవద్దు) యువత ధైర్యం, క్రమశిక్షణ, దేశభక్తితో ముందుకు సాగాలని నాయకులు పేర్కొన్నారు. శారీరక దృఢత్వం, మానసిక బలం, సద్గుణాలు కలిగిన యువతే బలమైన భారతాన్ని నిర్మించగలదని వారు తెలిపారు. హోలీని పర్యావరణానికి అనుకూలంగా, సురక్షితంగా జరుపుకోవాలని, సహజ రంగులను మాత్రమే ఉపయోగించాలని, నీటి వృథాను నివారించాలని ఏబీవీపీ యూనిట్ విద్యార్థులకు సూచించింది. ఈ కార్యక్రమంలో ఎబివిపి కార్యకర్తలు, విశ్వవిద్యాలయ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిజాంపేట్ వెంకటసాయి హోమ్స్ లో హోలీ సంబరాలు



**కూకట్ పల్లి, మార్చి 03 (ప్రజా జ్యోతి) :** నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని వెంకట సాయి హోమ్స్ లో మంగళవారం హోలీ పండుగ సంబరాలు అంబరాన్నంటాయి. ఉదయాన్నే కాలనీలో పిల్లలు, పెద్దలు, మహిళలు అందరూ కలిసి సంతోషంగా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ వేడుకలను జరుపుకున్నారు. దీంతో వెంకట సాయి హోమ్స్ కాలనీలో ఆహ్లాదకరమైన పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం పలువురు కాలనీ పెద్దలు మాట్లాడుతూ తమ కాలనీలో ప్రతి సంవత్సరం హోలీ వేడుకలను ఎంత సంతోషంగా జరుపుకుంటామని, ఈ హోలీ పండుగ అన్ని వర్గాల ప్రజల ఐకమత్యానికి నిదర్శనంగా నిలుస్తుంది అన్నారు. హోలీ వేడుకల్లో కాలనీవాసులు చైతన్య, రమ్య, శిరీష, సమత, అనూష, గౌతమి, రాగ దీప, మల్లిక, అర్చన, స్వాతి, నందిత, వంశీకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, మురళి, రాజు, చంద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు లింగరుల్ల సురేష్ జన్మదిన వేడుకలు ఘనంగా





**అల్వాల్ మార్చ్ 3 (ప్రజా జ్యోతి)** మా కాలనీకి ఎల్లప్పుడూ తోడ్పాటును అందిస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకుడు శ్రీ లింగరుల్ల సురేష్ గారి జన్మదిన వేడుకలు ఈ రోజు సాదాసీదాగా కానీ హృదయపూర్వకంగా జరుపుకున్నా రు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గారి కార్యాలయంలో అకస్మాత్తుగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కాలనీ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని సురేష్ గారి నాయకత్వాన్ని అభినందించారు.ఈ సందర్భంగా మా కాలనీ తరఫున ఆ యనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి, ఆయురా రోగ్యాలతో, విజయాలతో, సేవాభావంతో ముందుకు సాగాలని పలువురు కోరుకు న్నారు. ఈకార్యక్రమంలో సురేష్ రెడ్డి, ముత్యాలు రాజు, టెలికాం కాలనీ కుమ్మిట్ మరియు శ్రీనివాస్, శంకర్, నాగరాజు, గోపాల్ నాయక్, ప్రకేష్, మైవాన్ జంధర్ పాల్గొన్నారు.

## చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకుల కుటుంబాన్ని పరామర్శించిన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



**మొయినాబాద్, మార్చ్ 03 (ప్రజా జ్యోతి)** చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు, కీ.శే. శ్రీ సీహెచ్ సౌందరరాజన్ గారి కుటుంబ సభ్యులను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మంగళవారం ఉదయం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన సౌందరరాజన్ గారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.సౌందరరాజన్ ఎన్నో సంవత్సరాల పాటు భక్తులకు సేవలందిస్తూ ఆలయ ప్రతిష్టను మరింత పెంచారని ఎమ్మెల్యే కొనియాడారు. వారి మరణం ఆలయానికి తీరని లోటని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఈ క్లిష్ట సమయంలో దేవుడి ఆశీస్సులు వారికి తోడుగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏనుగుల రాకేష్ రెడ్డి, బాలాజీ టెంపుల్ మాజీ యూత్ అధ్యక్షులు ప్రశాంత్ యాదవ్ , రమేష్ యాదవ్ స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ అధికారులు, భక్తులు పాల్గొని సౌందరరాజన్ సేవలను స్మరించుకున్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని అందరూ ప్రార్థించారు.

## హోలీ శుభాకాంక్షలతో కంప్లీట్ ఎంటర్ టైనర్ "క్రేజీ కల్యాణం" మూవీ నుంచి బాలరాజుగా తరుణ్ భాస్కర్ ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్

నరేష్ వీకే, అనుపమ పరమేశ్వరన్, తరుణ్ భాస్కర్, రాజ్ వెడ్స్ రాంబాయి ఫేమ్ అఖిల్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా "క్రేజీ కల్యాణం". ఈ చిత్రాన్ని యారో సినిమాస్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెం. 2గా ప్యాషనేట్ ప్రొడ్యూసర్ బూసమ్ జగన్ మోహన్ రెడ్డి నిర్మిస్తున్నారు. దర్శకుడు బద్రప్ప గాజుల రూపొందిస్తున్నారు. ఈ రోజు హోలీ పండుగ సందర్భంగా "క్రేజీ కల్యాణం" మూవీ నుంచి టాలెంటెడ్ యాక్టర్ తరుణ్ భాస్కర్ నటించిన బాలరాజు క్యారెక్టర్ ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో తరుణ్ భాస్కర్ సూపర్ మ్యాన్ లా మంచి జోష్ లో కనిపిస్తున్నారు. పెళ్లి చుట్టూ సాగే ఆసక్తికరమైన కథతో కంప్లీట్ ఎంటర్ టైన్ మెంట్ తో సాగే చిత్రమిది. తెలంగాణలోని పలు గ్రామీణ ప్రాంతాల్లో "క్రేజీ కల్యాణం" సినిమా చిత్రీకరణ జరిపారు. సురేష్ బొబ్బిలి "క్రేజీ కల్యాణం" సినిమాకు సంగీతాన్ని అందిస్తున్నారు.నటీనటులు - నరేష్ వీకే, అనుపమ పరమేశ్వరన్, తరుణ్ భాస్కర్, అఖిల్, తదితరులు

# నిరుపేదల ఇండ్లను కూల్చివేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి పరిపాటిగా మారింది

### -భయాందోళనకు గురికోవద్దని ప్రజలకు భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి, మార్చి 03 (ప్రజా జ్యోతి) :**కూకట్ పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ సబిహా గోసుద్దీన్ తో కలసి పర్వత నగర్ ప్రజల పిలుపు మేరకు పర్వత నగర్ లో సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్వత్ నగర్ 1007 సర్వే నంబర్ లో ఎంతో కాలం కిందట ప్రభుత్వ అనుమతులతో ఇళ్లు నిర్మించుకున్న వారిని కొందరు వ్యక్తులు కోర్టు ఉత్తర్వుల పేరుతో నోటీసులు ఇస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ప్రజలు ఎవరు భయపడొద్దని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు భరోసా ఇచ్చారు. పేద ప్రజల ఇళ్లను లాక్కోవడం, పేదల ఇళ్లను ఏదో ఒక కారణం చెప్పి కూల్చివేయడం ఈ ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని విమర్శించారు. పర్వత్ నగర్ లో స్థలాలను గుంజుకునేందుకు కొందరు చేస్తున్న కుట్రలకు ఎవరు భయాందోళనకు గురికావద్దని సూచించారు. పర్వత్ నగర్ వాసుల సమాచారంతో మంగళవారం



ఉదయం స్థానిక మాజీ కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్ తో కలిసి స్థానికంగా పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు వారి ఆందోళనను వ్యక్త పరిచారు. ఇంటి నెంబర్లు, ప్రాపర్టీ ట్యాక్స్ లు, విద్యుత్, మంచినీటి కనెక్షన్లు, ప్రభుత్వ అనుమతి పత్రాలు వంటివి అన్ని ఉన్నా కూడా కోర్టు ఆర్డర్ పేరుతో భయాందోళనకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎవరూ కూడా ఆందోళనకు గురికావద్దని ఏమ్మెల్యే భరోసా ఇచ్చారు..

# భవన నిర్మాణ కార్మికుల అడ్డాలపై మౌలిక వసతులు కల్పించాలి: కే చందు యాదవ్

### - ఏఐటియుసి ఆధ్వర్యంలో తుపాకుల రాములు అధ్యక్షతన




**శేరిలింగంపల్లి,మార్చ్ 03 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజక వర్గం పరిధిలోని భవన నిర్మాణ ఇతర రంగాల కార్మికులు మౌలిక వసతులు కల్పించాలని ఏఐటియుసి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి చందు యాదవ్ హాజరై ప్రసంగిస్తూ హైదరాబాద్ మహానగంంలో భావన నిర్మాణ ఇతర రంగాల కు సంబంధించిన కార్మికులు ఉదయం 7 గంటల నుండి పని కోసం వివిధ ప్రాంతాలలో ఎదురుచూస్తూ ఉంటారని వేసవికాలం దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం అడ్డాలపై కనీస మౌలిక వసతులను కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.కార్మికుల సంక్షేమం కోసం అనేక పథకాలు తీసుకొస్తామని చెప్పిన ప్రభుత్వం వారు అక్కడ వెయిట్ చేస్తున్న సమయంలో మహిళలకు వాష్ రూమ్ కు వెళ్లే పరిస్థితి లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఐదు రూపాయల భోజనం ఏర్పాటు చేయాలని తాగడానికి మంచినీళు ఇతర సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా నాట్యం మండలి జిల్లా కౌన్సిల్ సభ్యులు కూన సుధాకర్ సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి జెట్టి శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులు ఎస్ కొండలయ్య కంటే శివకుమార్ భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.




# తీరొక్క రంగులతో హోలీ కేళి

### - రంగుల పండుగ.. రంగుల మయమైన పిల్లలు పెద్దలు

### - సోదర భావానికి ప్రతీక హోలీ సంబరాలు



**యాచారం, మార్చి 03 (ప్రజాజ్యోతి):** మండల వ్యాప్తంగా గ్రామాల్లో హోలీ సంబరాలు అంబరాన్ని అంటాయి. హోలీ వేడుకలు కామ దహనంతో ప్రారంభమయ్యాయి. గ్రామాల్లో ప్రధాన కూడళ్లలోనూ ఉదయం నుంచి యువత, పెద్దలు, పిల్లలు హోలీ పండుగ సందడి చేశారు. చిన్న పెద్ద తేడా లేకుండా ఒకరిపై ఒకరు ప్రేమ, ఆప్యాయత కనబరుస్తూనే తీరొక్క రంగులు చల్లుకున్నారు. యువత డీజే పాటలతో, బ్యాండ్ వాయిద్యాలతో నృత్యాలు చేస్తూ రంగుల పండుగను రంగుల మయం చేశారు. సహజ సిద్ధమైన రంగులను వాడుతూ రసాయనిక రంగులకు ప్రాధాన్యత ఇవ్వకుండా కృత్రిమ రంగులతో హోలీ వేడుకలు జరుపుకున్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకోవడం ద్వారా హోలీ పండుగకు మరింత ప్రాధాన్యత ఇచ్చారు. పండుగలు కేవలం సంబరాలు మాత్రమే కాదని సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలుస్తాయన్నారు. హోలీ వేడుకలు సోదర భావానికి ప్రతీక అన్నారు. సహజమైన రంగుల్ని వాడడం ద్వారా ప్రకృతిని సంరక్షించుకోవాలన్న సందేశాలను ఇచ్చారు. గ్రామాల్లో మహిళలు హోలీ హోలీల హోలీచెమ్మ కేలీల హోలీ అంటూ జానపదులు పాడుతూ ఆకట్టుకున్నారు. ముందు తరాలకు పండగ సంస్కృతి సంప్రదాయాలను అందించేలా పండగ పరామర్థాన్ని వివరించేలా పండగను జరుపుకున్నారు. ఞ భాస్కర్, అఖిల్,

# టమాట ధర ఢమాల్..!

### - కిలో ధర రూ.4 రూపాయలే

**తలకొండపల్లి మార్చ్03 (ప్రజాజ్యోతి):**ఆరుగాలం కష్టపడి,అప్పులు చేసి పండించిన పంట చేతికి వచ్చే సరికి రైతన్నల ఆశలు అడియాసలయ్యాయి.ఒకప్పుడు కిలో వంద రూపాయల ధర పలికిన టమాట,నేడు కేవలం రూ. 4కే పడిపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు.కనీసం కోత ఖర్చులకు కూడా డబ్బు రాక,పండించిన పంటను పొలాల్లోనే వదిలేసి,తిరిగి నాగలితో దున్నేయాల్సిన దుస్థితి నెలకొంది.టమాట బాక్స్‌కు మార్కెట్‌లో ధర రూ.100 చొప్పున పలుకుతుం ది.గతంలో అదే బాక్స్‌కు రూ.800 నుంచి రూ.వెయ్యి వరకు ధర వచ్చేదని రైతులు చెబుతున్నారు.ప్రస్తుతం పంట తెంపి అమ్మితే కూలీలకు సరిపడా డబ్బు కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తెంపిన పంటను మార్కెట్‌కు తరలించలేక పంటను చేలల్లోనే పారబోసి కలియదున్నుతున్నారు.



# మాజీ స్పీకర్ కీర్తిశేషులు దుద్దిల్ల శ్రీపాద రావు జయంతి వేడుకలు

**- నివాళులర్పించిన మహేందర్ యాదవ్ బేరి రాంచందర్ యాదవ్**




**శేరిలింగంపల్లి,మార్చ్ 03 (ప్రజాజ్యోతి):**మాజీ స్పీకర్ కీ.శే. దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలో పాల్గొని విగ్రహానికి పూలదండలువేసీ ఘనంగా నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించిన తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్, యువజన సంఘం అధ్యక్షులు కుమార్ యాదవ్ బృందం.

మన ఐటి మినిస్టర్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు తండ్రిగారైన కీర్తిశేషులు శ్రీపాదరావు 89వ జయంతి వేడుక హైటెక్ సిటీ శిల్పకళా వేదికలో ఘనంగా జరిగింది.తెలంగాణ రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్యేలు పెద్దలు శ్రీపాద రావు బంధువులు మిత్రులు,అభిమానులు పాల్గొని జయంతి వేడుకలను తిలకించి ఘనంగా విగ్రహానికి పూలదండలతో సత్కరించి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.ట్రాన్స్పోర్ట్ మినిస్టర్ పొన్నం ప్రభాకర్ మినిస్టర్ లక్ష్మణ్ మిగతా మంత్రులు ఎమ్మెల్యేలు పాల్గొని శ్రీపాదరావు విగ్రహానికి పూలదండలు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. అభిమానులు అందరితోపాటు తెలంగాణ బిసి ఐక్యవేదిక అధ్యక్షులు బేరీ రామచంద్ర యాదవ్,యువజన అధ్యక్షుడు కుమార్ యాదవ్, కొయ్యడ మధు యాదవ్, అనిల్ కుమార్,సునీల్ కుమార్,రాఘవేందర్, పాల్గొని శ్రీపాదరావు విగ్రహానికి పూల దండలు వేసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. అందరూ శ్రీపాద రావు ని జ్ఞప్తికి తెచ్చుకుంటూ ప్రజల మనిషి పేదల పెన్నిధి గర్వం లేని వ్యక్తి అని జ్ఞాపకం చేసుకున్నారు గ్రామ సర్పంచ్ స్థాయి నుండి ఎమ్మెల్యేగా మూడుసార్లు ఎన్నికయి ఏకగ్రీవంగా ఉమ్మడి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్లో స్పీకర్ గా ఎన్నిక కావడం విశేషం . తండ్రి బాటలోనే సుపుత్రుడైన ఐ.టీ.మంత్రి శ్రీధర్ బాబు కూడా పేదల కోసం ప్రజాసేవలో సహాయకారిగా మెచ్చుకో దగ్గవిషయం.కీర్తిశేషులు శ్రీపాద రావు మేధావి పెద్దపెద్దచదువులు చదివి బిఎస్సి ఎల్ఎల్ఎం అడ్వకేట్ గా ఎంతో మందికి సహాయం చేయడం జరిగింది.పెద్దలందరూ ప్రసంగిస్తూ శ్రీపాదరావు సేవలను వారి మంచి మనసును ప్రజా సేవలోనే ఆకస్మిక మరణం గుర్తు చేసుకొని ఆయన గుణగణాలను కొనియాడారు.జయంతి ఉత్సవం ఘనంగా గొప్పగా నిర్వహించడం ఆయన కుమారుడైన శ్రీధర్ బాబు అందరిని ఆహ్వానించడం విజయవంతంగా కార్యక్రమం చేయడం జరిగింది.

# ఆసుపత్రిలో చోరీ కేసును ఛేదించిన మియాపూర్ పోలీసులు

## - 7 తులాల బంగారం రికవరీ

**శేరిలింగంపల్లి, మార్చ్ 03 (ప్రజాజ్యోతి):**మదీనగూడలోని ఓ ప్రముఖ ప్రైవేట్ ఆసుపత్రిలో రోగుల సహాయకుల అజాగ్రత్తను ఆసరాగా చేసుకుని వరుస చోరీలకు పాల్పడుతున్న మహిళను మియాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు.మియాపూర్ డిటెక్టివ్ ఇన్ స్పెక్టర్ రమేష్ నాయుడు తెలిపిన వివరాల ప్రకారం.... చందానగర్ శివాజీ నగర్కు చెందిన జె. దుర్గ (45) అనే మహిళ అదే ఆసుపత్రిలో హౌజ్ కీపింగ్ సిబ్బందిగా పనిచేస్తూ,సులభంగా డబ్బు సంపాదించాలనే దురాశతో ఈ నేరాలకు పాల్పడుతున్నట్లు విచారణలో తేలింది.గత నెల ఫిబ్రవరి 25న, చందానగర్ అపర్ణ హిల్ పార్క్కు చెందిన ఒక సాఫ్ట్వేర్ ఇంజినీర్ తన భార్య చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చేరారు.ఆమె ఎస్ఐసీయూలో ఉండగా,ఆయన గదిలో ఒంటరిగా ఉన్న సమయంలో నిందితురాలు కేవలం ఐదు నిమిషాల వ్యవధిలో (రాత్రి 8:51 నుండి 8:56 మధ్య) లోపలికి ప్రవేశించి, బ్యాగులో భద్రపరిచిన 3 తులాల గొలుసు, 3 తులాల గాజులు, ఒక తులం చెవి రింగులతో పాటు 3 తులాల వెండి వస్తువులను అపహరించింది. మరుసటి రోజు ఉదయం బాధితుడు తన వస్తువులు పోయినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.కేసు నమోదు చేసుకున్న మియాపూర్ పోలీసులు, డీఐ రమేష్ నాయుడు నేతృత్వంలో ఆసుపత్రిలోని సీసీటీవీ కెమెరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. నిందితురాలు అనుమానాస్పదంగా గదిలోకి వెళ్లడం, విధి ముగిసిన తర్వాత భద్రతా సిబ్బందికి తన సంచిని చూపించకుండా తనిఖీల నుండి తప్పించుకోవడం కెమెరాలో రికార్డ్ అయ్యింది. సాంకేతిక ఆధారాల సహాయంతో పోలీసులు ఆమె నివాసంలోనే అదుపులోకి తీసుకున్నారు. విచారణలో ఆమె తన నేరాన్ని అంగీకరించింది.స్వాధీనం చేసుకున్న సొత్తు...నిందితురాలి వద్ద నుండి సుమారు 7 తులాల బంగారు ఆభరణాలు మరియు 2.5 తులాల వెండి వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసును అత్యంత వేగంగా ఛేదించి, బాధితులకు



న్యాయం చేసిన పోలీసు సిబ్బందిని ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు.ప్రజలు, ఆసుపత్రి యాజమాన్యాలకు సూచనలు....ఆసుపత్రులకు వచ్చేటప్పుడు విలువైన ఆభరణాలు, భారీ నగదు వెంట తీసుకురావద్దు.ఆసుపత్రి యాజమాన్యాలు తమ సిబ్బందిపై నిఘా ఉంచాలన్నారు.సీసీటీవీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా చూసుకోవాలని సూచించారు. ఏదైనా అనుమానాస్పద వ్యక్తి లేదా సంఘటన కనిపిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# ఫతేనగర్ శివాలయంలో అట్టుకల్ పొంగాలా మహోత్సవం వేడుకలు

**- పాల్గొన్న సీనియర్ బిజెపి నాయకులు కంచి మహేందర్**

**బాలానగర్, మార్చి 03 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ పరిధిలోగల శివాలయంలో అట్టుకల్ పొంగాలా మహోత్సవం భక్తి శ్రద్ధల మధ్య వైభవంగా నిర్వహించారు. కేరళకు చెందిన ఈ పవిత్ర ఉత్సవం అట్టుకల్ పొంగాలాగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. మహిళల అత్యధిక సమూహంగా నిర్వహించబడే ఈ వేడుకకు గిన్నిస్ వరల్డ్ రికార్డ్లో స్థానం లభించడం విశేషం. ఈ సందర్భంగా స్థానిక మహిళా భక్తులు సంప్రదాయరీతిలో పొంగాల వండి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగాయి. ఈ కార్యక్రమానికి బీజేపీ సీనియర్ నాయకుడు కంచి మహేందర్ హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. భక్తులతో కలిసి ఉత్సవంలో పాల్గొని సాంప్రదాయ సంస్కృతిని కాపాడుకోవాలని సూచించారు. అలాగే ఆలయ కమిటీ అధ్యక్షుడు చంద్రన్, కార్యదర్శి జైన్, రేజీ తదితర కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. భక్తులకు అవసరమైన సౌకర్యాలను కల్పిస్తూ వేడుకలను విజయవంతంగా నిర్వహించారు.



# సాయి ప్రియ కాలనీలో ఉచిత మెగా వైద్య శిబిరం

**- వైద్య శిబిరాన్ని నిర్వహించిన లీత చారిటబుల్ ట్రస్ట్, ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోప్ సంస్థ**

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న తుంగతుర్తి రవి, ట్రస్ట్ సభ్యులకు అభినందనలు**



**ఉప్పల్ మార్చ్ 3 ప్రజా జ్యోతి** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని పర్వతాపూర్ సాయి ప్రియ కాలనీ రోడ్ నెంబర్ 05 లో లీత చారిటబుల్ ట్రస్ట్, ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోప్ సంయుక్త ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లీతా చారిటబుల్ ట్రస్ట్ పెద్దలు డాక్టర్ చిరంజీవి,డాక్టర్ కమల చిరంజీవి, పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఆర్ వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి పాల్గొన్నారు. ఈ శిబిరంలో సుమారు 300 మందికి బిపి, షుగర్, రక్త పరీక్షలు, దంత పరీక్షలు, కంటి పరీక్షలు, ఎక్స్రే, ఈసీజీలతో పాటు గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు ప్రత్యేక వైద్య చికిత్సలు ఉచితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ మానవ సేవే మాధవసేవగా భావించి లీత చారిటబుల్ ట్రస్ట్, ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోప్ సంయుక్తంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ఫౌండేషన్ సభ్యులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆదేశాలకు కార్పొరేట్ స్కూళ్ల ధిక్కారం!

**- నిబంధనల ఉల్లంఘనపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**- ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహిపాల్**




**చేవెళ్ల మార్చి 03(ప్రజా జ్యోతి):** సెలవు రోజున పాఠశాలలను నడిపిస్తూ విద్యార్థులపై అధిక భారం మోపడం సరికాదని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహిపాల్ అన్నారు. ప్రభుత్వ ఆదేశాలను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్న విద్యా సంస్థలపై సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. హోలీ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలకు సెలవు ప్రకటించినప్పటికీ, చేవెళ్లలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ నిర్వహణ కొనసాగిందని తెలిపారు. ఈ చర్య ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు. దీనికి నిరసనగా ఏబీవీపీ నాయకులు పాఠశాల ఎదుట ఆందోళన చేపట్టి తమ అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు.కార్పొరేట్ విద్యా వ్యవస్థలు ఫలితాల పేరుతో విద్యార్థులపై తీవ్ర ఒత్తిడి పెంచుతున్నాయని, సెలవు రోజుల్లో కూడా తరగతులు నిర్వహించడం వల్ల విద్యార్థులు మానసికంగా ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంటోందని మహిపాల్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి అంశాలను విద్యాశాఖ అధికారులు సీరియస్గా తీసుకుని కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి హారిక, అనిల్, హరికృష్ణ, మల్లేష్, మందిర్, లోకేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## బాలికపై అత్యాచారం కేసులో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

### -డిసిపి క్రైమ్ ముత్యం రెడ్డి

**శేరిలింగంపల్లి,మార్చ్ 03 (ప్రజాజ్యోతి):** మైనర్ బాలికను అపహరించి ఆరు నెలల పాటు నిర్బంధించి పలుమార్లు అత్యాచారానికి పాల్పడిన నిందితుడికి న్యాయస్థానం 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించినట్లు హైదరాబాద్ డీసీపీ క్రైమ్స్ ముత్యం రెడ్డి తెలిపారు.వివరాల్లోకి వెళ్తే... దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన షేక్ నసీర్ అలియాస్ అహ్మద్ (35), స్వస్థలం వికారాబాద్ జిల్లా, ప్రస్తుతం దుండిగల్ నివాసి, 2021 అక్టోబర్ 29న మధ్యాహ్నం సమయంలో ఇంట్లో ఉన్న మైనర్ బాలికను బెదిరించి అపహరించాడు. బాలిక ఇంట్లో కనిపించకపోవడంతో ఆమె తండ్రి అక్టోబర్ 30న దుండిగల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, క్రైమ్ నం. 1016/2021గా సెక్షన్ 363 ఐపీసీ కింద కేసు నమోదు చేశారు.దర్యాప్తులో నిందితుడు బాలికను ముంబైకు తీసుకెళ్లి సుమారు ఆరు నెలల పాటు ఒక గదిలో నిర్బంధించి పలుమార్లు అత్యాచారం చేసినట్లు వెలుగులోకి వచ్చింది. బాధితురాలి వాంగ్మూలం ఆధారంగా ఐపీసీ సెక్షన్లు 376(2)(అ), 344, 506తో పాటు పోక్సో చట్టం సెక్షన్ 5(శ్రీ) తీ/ష 6లను చేర్చారు.నిందితుడిని 11.05.2022న అరెస్ట్ చేసి, పూర్తి స్థాయి దర్యాప్తు అనంతరం చార్జ్‌షీట్ దాఖలు చేశారు. విచారణ అనంతరం మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక న్యాయస్థానం నిందితుడిని దోషిగా తేల్చి కింది విధంగా శిక్ష విధించింది.పోక్సో చట్టం సెక్షన్ 5(శ్రీ) తీ/ష 6 కింద 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.5,000 జరిమానా.,ఐపీసీ సెక్షన్ 363 కింద 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.2,000 జరిమానా,ఐపీసీ సెక్షన్ 344 కింద 3 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.1,000 జరిమానా,ఐపీసీ సెక్షన్ 506 కింద 1 సంవత్సరం కఠిన కారాగార శిక్ష, రూ.500 జరిమానా.అదనంగా బాధితురాలికి రూ.5 లక్షల పరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశించింది.పోక్సో కేసుల్లో వేగవంతమైన దర్యాప్తు, సాక్ష్యాధారాల సమగ్ర సమర్పణతో నిందితుడికి కఠిన శిక్ష పడేలా కృషి చేసిన దర్యాప్తు అధికారులను డీసీపీ క్రైమ్స్ ముత్యం రెడ్డి అభినందించారు. మహిళలు, బాలికల భద్రతకు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

## నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటా

### - మున్సిపల్ చైర్మన్ దేవర సమత వెంకట్ రెడ్డి

### - అంగడి బజారు కాలనీలో బోరు ఫ్లెషింగ్



**చేవెళ్ల మార్చి 03 (ప్రజా జ్యోతి):**చేవెళ్ల మున్సిపల్ పరిధిలో ఎక్కడా నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్మన్ దేవర సమత వెంకట్ రెడ్డి తెలిపారు. మున్సిపల్ పరిధిలోని 18 వ వార్డులో తలెత్తిన నీటి సమస్యపై ప్రజల విజ్ఞప్తికి స్పందిస్తూ మంగళవారం చర్యలు చేపట్టారు. 18 వ వార్డు కౌన్సిలర్ మంగలి కల్యాణి యాదగిరి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి, 15 వ వార్డు కౌన్సిలర్ బండారు శైలజా ఆగిరెడ్డి కలిసి అంగడి బజారు కాలనీలో బోరు ఫ్లెషింగ్ నిర్వహించారు. వేసవి సమీపిస్తున్న తరుణంలో మున్సిపల్ పరిధిలో ఎక్కడా నీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని చైర్‌పర్సన్ తెలిపారు. అవసరమైన చోట కొత్త బోర్లు వేయించడంతో పాటు పాత బోర్లకు ఫ్లెషింగ్ చేయిస్తామని స్పష్టం చేశారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు రాకుండా అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మాజీ డైరెక్టర్ మంగలి యాదగిరి, బాలు, కరుణాకర్ స్థానికులు పాల్గొన్నారు.

## మియాపూర్ మక్తలో విషాదం: ప్రేమ వ్యవహారంతో యువతి ఆత్మ హత్య



**శేరిలింగంపల్లి, మార్చ్ 03 (ప్రజాజ్యోతి):**మెదక్ జిల్లా నారాయణఖేడ్ గ్రామానికి చెందిన మేఘవత్ సోని బాయి 20 , మియాపూర్ మక్తలోని ఫస్ట్ హెల్త్ ల్యాబ్స్‌లో స్టాఫ్ నర్సుగా పనిచేస్తూ, రెడ్డి ఎంక్లవ్ లో పీజీ హాస్టల్ లో ఉంటూ జీవనం కొనసాగుతుంది.ఒక సంవత్సరం నుండి ఫస్ట్ హెల్త్ క్లినిక్ లో పనిచేస్తుంది.సోమవారం సోని పని వెళ్లకుండా హాస్టల్ గదిలోనే ఉంది గదిలో తోటి స్నేహితులు ఉద్యగాలకు వెళ్లారు. స్నేహోతులు రాత్రి 10 గంటల సమయంలో హాస్టల్ రూమ్ కు వచ్చి చూసే సరికి తలుపులు లోపలి నుంచి గడియ పెట్టి ఉన్నాయి. ఎంత పిలిచినా ఉలుకు పల ుకు లేదు స్నేహితులు,హాస్టల్ యాజమాన్యం కిటికీ లోనుండి చూడగా సోని పైకప్పు ఉక్కు కు చున్నీతో ఉరి వేసుకొని వేలా డుతూ కనిపించింది వెంటనే తల పులు బద్దల కొట్టి లోపలికి వెళ్లి కిందికి దించి మియాపూర్ పోలీసులకు సమాచారం అందించారు.సహచరులు గుర్తించి వెంటనే ఆమెను ఆసుపత్రికి తరలించినప్పటికీ, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిరా రించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తర లించారు.గత కొంతకాలంగా తన సొంత గ్రామానికి చెందిన ఓ యూవకుడు ఆమె ప్రేమించుకుంటున్నారు. వారి మధ్య గొడవలతో మనస్తపం చెంది ఉండ వచ్చు. కు టుంబ సభ్యులు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నాము.

## రూ. 1.7 లక్షల విలువైన 24 ఖరీదైన మద్యం బాటిల్ లో పట్టివేత

### -ఇద్దరి అరెస్ట్ మరో ఇద్దరిపై కేసు నమోదు






**శేరిలింగంపల్లి, మార్చ్ 03 (ప్రజాజ్యోతి):** ప్రమాద స్థితిలో రోగుల ప్రాణాలకు అత్యవసరంగా అందించే బ్లడ్ ప్లాస్మా ఢిల్లీ టు హైదరాబాద్ సరఫరా చేసే వాహనంలో ఖరీదైన మద్యం బాటిళ్ల లను బ్లడ్ ప్లాస్మా వాహనంలో అక్రమంగా రవాణా చేస్తూ ఎస్ టి ఎఫ్ ఈ టీం లీడర్ అంజిరెడ్డి సిబ్బందికి పట్టుబడ్డారు. వివరాల్లోకి వెళితే.చింతల జైపాల్ రెడ్డి బ్లడ్ ప్లాస్మా వాహనాన్ని హైదరాబాద్ ఢిల్లీ టు నడుపుతూ ఉంటాడు.ఢిల్లీలో మద్యం తక్కువ ధరలకు లభిస్తాయని ఆలోచనతో కార్యాలయంలో పనిచేసే పెద్ద ఆఫీసర్లు పలుమార్లు గ్లెన్లివెన్ ఖరీదైన మద్యం బాటిల్లను తీసుకువస్తూ అధికారులకు ఇస్తూ ఉండేవాడు.తను కూడా కొంత కమిషన్ తీసుకునేవాడు. ఈ సమాచారం అందుకున్న ఎస్టీఎఫ్ ఏ టీం లీడర్ అంజిరెడ్డి తమ సిబ్బంది కలిసి గాగ్లాపూర్ టు నర్సాపూర్ హైవే రోడ్డులో తనిఖీలు నిర్వహించి వాహనాన్ని పట్టుకున్నారు.వాహనంలో 24 గ్లెంలివేట్ మద్యం బాటిలను స్వాధీనం చేసుకున్నారు.పట్టుకున్న మద్యం వడ్డీల విలువ రూ. 1. 70 లక్షలు గా ఉంటుందని అంచనా వేశారు.ఈ కేసులో చింతల జైపాల్ తో పాటు బాలకృష్ణారెడ్డిని అరెస్ట్ చేశారు.ఈ కేసులో విన్నీ కుమార్ కనుగంటి తిరుపతి పై కూడా కేసు నమోదు చేసినట్లు అంజిరెడ్డి తెలిపారు.నిందితులను మద్యం బాటిల్లను కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు తెలిపారు.

## నిరుపేదలకు అండగా సీఎంఆర్ఎఫ్

### సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్

### లబ్ధిదారుని కుటుంబీకులకు చెక్కు అందజేత



**యాచారం, మార్చి 03 (ప్రజాజ్యోతి):** ఆసుపత్రిలో వైద్య సేవలు పొందిన నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ ఆర్థికంగా భరోసా ఇస్తుందని సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్ అన్నారు. మేడిపల్లి నక్కర్తలో ఎరుకలి నరసింహ అనారోగ్యంతో ఉంటూ మెరుగైన ఆరోగ్యం కోసం వైద్య ఖర్చుల నిమిత్తమై ముఖ్యమంత్రి సహాయనిది కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి సహకారంతో నరసింహకు రూ. 48 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరు అయింది. చెక్కును ఉపసర్పంచ్ మధుకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ బాలరాజ్ గౌడ్, మాజీ ఎంపీటీసీ మోటే శ్రీశైలంతో కలసి నరసింహ కుటుంబ సభ్యులకు సర్పంచ్ అందజేశారు. అనారోగ్య బాధితులంతా ఆరోగ్యంగా ఉండాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అన్నారు. నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌కు సర్జికల్ దిగ్గజాలను తీసుకువచ్చిన ఫెర్నాండెజ్




### - ఒకే రోజు ఇంటెన్సివ్ సీఎంఈలో 140 నిపుణుల నైపుణ్యాభివృద్ధి

**సోమాజిగూడ,మార్చి3(ప్రజాజ్యోతి) :** ఫెర్నాండెజ్ హాస్పిటల్ ఎడ్యుకేషనల్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్ తమ ప్రతిష్టాత్మక నిరంతర వైద్య విద్య కార్యక్రమమైన "బేసిక్స్ అండ్ బియాండ్ " ఏ మాస్టర్‌క్లాస్ ఇన్ మినిమల్లీ ఇన్వేసివ్ గైనక్ అండ్ పెల్విక్ సర్జరీ"ని విజయవంతంగా నిర్వహించిందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "బేసిక్స్ అండ్ బియాండ్ " కార్యక్రమంలో భాగంగా తెలంగాణ సహా పొరుగు రాష్ట్రాల నుండి 140 కి పైగా కన్సల్టెంట్లు, రెసిడెంట్లు, ఫెలోలు, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు రోజంతా జరిగిన విద్యా కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారని అన్నారు. అడ్వాన్స్‌డ్ మినిమల్లీ ఇన్వేసివ్ గైనకాలజికల్ సర్జరీ పట్ల పెరుగుతున్న ఆసక్తిని ఇది ప్రతిబింబించిందన్నారు. సిద్ధాంతపరమైన జ్ఞానానికి మరియు ప్రత్యక్ష శస్త్రచికిత్స ప్రక్రియలకు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించే లక్ష్యంతో ఈ మాస్టర్‌క్లాస్‌ను రూపొందించారు. లైవ్ సర్జికల్ ప్రదర్శనలు, వివరణాత్మక కేసు చర్చలు, సర్జికల్ ప్లానింగ్, సమస్యల నివారణ మరియు శస్త్రచికిత్స సమయంలో తలెత్తే ఇబ్బందుల పరిష్కార మార్గాలపై లోతైన అవగాహనను ఈ కార్యక్రమం అందించిందన్నారు. సన్‌రైజ్ ఆసుపత్రి కన్సల్టెంట్ గైనకాలజిస్ట్, లాపరోస్కోపిక్ సర్జన్, విభాగాధిపతి అయిన డాక్టర్ హాఫీజ్ రెహమాన్, ఫెర్నాండెజ్ హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ మరియు గైనకాలజీ విభాగం అధిపతి డాక్టర్ కృపా పటాలయ్, ఫెర్నాండెజ్ ఫౌండేషన్ సీఈఓ సమీర్ వియెరా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ విద్యా సెషన్లు మరియు లైవ్ కేసుల ముఖ్యాంశాలలో భాగంగా కొన్ని కీలకమైన శస్త్రచికిత్సల గురించి వివరించారు. వాటిలో: టోటల్ లాపరోస్కోపిక్ హిస్టెరెక్టమీ (సాధారణ స్థాయి నుండి క్లిష్టమైన వరకు), ఎండోమెట్రియోసిస్ సర్జరీ, కష్టతరమైన మయోమెక్టమీ, కంప్లీట్ యుటెరోవాజినల్ ప్రోలాప్స్ రిపేర్, ఓల్డ్ కంప్లీట్ పెరినియల్ టియర్ రిపేర్, నాన్-డిసెంట్ వెజైనల్ హిస్టెరెక్టమీ, స్ట్రెస్ యూరినరీ ఇన్కాంటినెన్స్ కోసం టీఓటీ వాల్ట్ ప్రోలాప్స్ మేనేజ్‌మెంట్ వంటి అంశాలు ఉన్నాయన్నారు.

# నార్మల్ డెయిరీ మనుగడ కోసమే ఎన్డిడీబి తో ఒప్పందం

**త్వరలోనే 10 కోట్ల రూపాయల నిధులు మంజూరు**

**రైతులకు పెండింగ్ పాల బిల్లులు,**

**ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తాం**

**చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి వెల్లడి**

**అభ్యంతరం వ్యక్తం చేసిన మాజీ చైర్మన్**

**గుత్తా జితేందర్ రెడ్డి, మాజీ డైరెక్టర్లు**

**వాడి వేడిగా కొనసాగిన 28వ సర్వసభ్య సమావేశం**



**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 03 (ప్రజాజ్యోతి)** హయత్ నగర్ రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంస్థ(నార్మల్) 28వ సర్వసభ్య సమావేశం మంగళవారం హయత్ నగర్ లోని ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది. సంస్థను కష్టాల నుండి గట్టెక్కించేందుకు జాతీయ పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థతో కుదుర్చుకున్న ఒప్పందంపై సమావేశంలో ప్రధానంగా చర్చ కొనసాగింది. ఈ సందర్భంగా చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ సంస్థ మనుగడ కోసమే ఎన్డిడిబి తో ఒప్పందం కుదుర్చుకున్నామని, సంస్థకు పూర్వ వైభవం తీసుకురావడానికి ఈ ఒప్పందం అన్నారు. ఆ సంస్థ సహకారంతో ప్రత్యేక నిధులు వెచ్చించి పాల ఉత్పత్తి రైతులకు చెల్లించాల్సిన బకాయిలను, ఉద్యోగులకు ఇవ్వాల్సిన జీతాలను చెల్లిస్తామన్నారు. ఈ ఒప్పందంపై మాజీ చైర్మన్ గుత్తా జితేందర్ రెడ్డి, మాజీ డైరెక్టర్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సంస్థ ప్రయోజనాలకు విరుద్ధంగా నిర్ణయాలు ఉన్నాయంటూ వాళ్లు మండిపడ్డారు. రైతులు సైతం తమకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని పట్టుపట్టడంతో కొద్దిసేపు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. సుమారు 350 మంది పాల సహకార సంస్థల చైర్మన్లు రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ చైర్మన్ గుత్తా జితేందర్ రెడ్డి మాట్లాడుతూ తాను చైర్మన్ గా ఉన్న సమయంలో సంస్థను అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లాలని, ఇప్పుడు ఎలా నష్టాల్లో ఉంటుందని ప్రశ్నించారు. అనంతరం చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ తాను పదవీ ఆకాంక్షతో ఈ పదవి చేపట్టలేదని, రైతుల సంక్షేమానికి చైర్మన్గా బాధ్యతలు తీసుకున్నానని తెలిపారు. మదర్ డైరీలో అనధికార ఉద్యోగస్తుల నియామకమే పెద్ద భారంగా మారిందని, ఉద్యోగస్తుల నియామకం ఏ ప్రాతిపదికన చేపట్టారని వారు మాజీ చైర్మన్ లను సూటిగా ప్రశ్నించారు. డైరీ అభ్యున్నతికి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీహరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో ఎన్ టి డి పి తో ఒప్పందం చేసుకున్నామని తెలిపారు. రైతులకు చెల్లించాల్సిన బకాయిల కోసం వెంటనే 10 కోట్ల రూపాయలు ఇవ్వమని ఎన్డిడీపీని కోరినట్లు చెప్పారు. ఈ ఒప్పందంతో ఎలాంటి నష్టం లేదని మధుసూదన్ రెడ్డి స్పష్టం చేశారు. నార్మల్ పాలకవర్గం ద్వారా పాల సేకరణ చేయాలని, మార్కెటింగ్ దాము చూసుకుంటామని షరతులు విధించారన్నారు. త్వరలో ఎన్డిడీపీ అధికారుల బృందాన్ని పంపించి అన్ని సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చైర్మన్ తెలిపారు. ఈ సమావేశంలో నార్మల్ ఎండి కాటిపల్లి లింగారెడ్డి, బోర్డు డైరెక్టర్లు జయశ్రీ, ఉప్పల్ వెంకట్ రెడ్డి, జలంధర్ రెడ్డి, అలివేలు రంగారెడ్డి, పుప్పాల నరసింహులు, కస్తూరి పాండు, సంధిలా భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# బాలానగర్‌లో విషాదం... స్కూటీ జారి ఎలక్ట్రీషియన్ మృతి



**బాలానగర్, మార్చి 03 (ప్రజా జ్యోతి) :** బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పరిధిలో సోమవారం రోడ్డు ప్రమాదం జరిగింది. కుటుంబాన్ని విషాదంలోకి నెట్టింది. అందిన వివరాల ప్రకారం జీవన్ ల్యాబ్ కంపెనీలో ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్న ముందుకు జీవన్ ( వ్యక్తి స్కూటీ జారి తీవ్ర గాయాలపాలై మృతి చెందిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసుల సమాచారం మేరకు మంగళవారం ఉదయం 7 గంటలకు విధులకు వెళ్లిన బాధితుడు మహెచ్ఏఎల్ గేట్ నెం.2 సమీపంలో తన స్కూటీపై ప్రయాణిస్తుండగా ప్రమాదవశాత్తు కింద పడిపోయాడు. ఈ ఘటనలో జరిగిన ప్రమాదంలో ఆయన తలకు తీవ్ర గాయం అయ్యింది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. తక్షణమే ఘటన స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది ఆయనను సమీప ంలోని ఆర్ఎన్సీ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు వైద్యులు పరీక్షించి అప్పటికే ఆయన మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ ఘటనలో మృతుడి భార్య మంకు జీవిత బాల ానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన భర్త మరణంపై ఎటువంటి అనుమానం లేదని, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె పోలీసులకు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి రహదారి పరిస్థితులా, వాహన లోపమా లేక ఇతర కారణాలా? అన్న దానిపై విచారణ కొన సాగుతోంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలి ంచినట్లు పోలీసులు తెలి పారు. ఘటనతో బాధిత కుటుంబంలో విషాద ఛాయలు అలుముకు న్నాయి. సహ చర ఉద్యోగులు, స్థానికులు మృతుడి కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేస్తున్నారు.

# గర్భిణీ స్త్రీ కి రక్తదానం చేసిన యువకులు

**-కృతజ్ఞతలు చెప్పిన కుటుంబ సభ్యులు బంధువులు**

**తాండూరు మార్చ్ 3 ప్రజా జ్యోతి :-** తాండూరు మండలం ఐనెల్లి గ్రామానికి చెందిన ఓ గర్భిణి స్త్రీకి పురిటి నొప్పులు రావడంతో కాన్పు కోసం తాండూరు పట్టణంలోని జెబి ఆసుపత్రిలో కుటుంబ సభ్యులు చేర్పించారు. గర్భిణీ స్త్రీని పరిశీలించిన వైద్యులు గర్భిణి స్త్రీ మాసని వీరమాణికి ఆపరేషన్ చేయడం కోసం బి-పాజిటివ్ రక్తం అత్యవసరంగా అవసరమని అక్కడి వైద్యులు సూచించారు. దీంతో కావాల్సిన రక్తం కోసం కుటుంబ సభ్యులు సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో సమాచారం తెలుసుకున్న తాండూరు మండలం అంతారం గ్రామానికి చెందిన మ్యాతరి ప్రవీణ్ కుమార్, కోస్గి మహేష్ (హన్మంత్), సేరి వెంకట్ రాం రెడ్డి (రాజు పటేల్) స్పందించి ఆసుపత్రికి వెళ్లి రక్తదానం చేసి గర్భిణీ స్త్రీ తోపాటు పుట్టబోయే బిడ్డ ప్రాణాలను కాపాడడం కోసం రక్తదానం చేయడం సంతోషకరమైన పలువురు ప్రశంసించారు. ఒకే గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు గర్భిణీకి స్త్రీకి కావలసిన రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. దీంతో మానవత్వం చాటుకున్న ఆ యువకులను పలువురు అభినందించారు.



# ఎల్లుండి పెళ్లి.. ఇంతలోనే ప్రమాదం!

**- టిప్పర్ కారు ఢీ.. యువకుడు తీవ్రంగా గాయాలు**



**చేవెళ్ల, మార్చి 03 (ప్రజా జ్యోతి):** పెళ్లి వేడుకకు సిద్ధమవుతున్న కుటుంబంలో ఒక్కసారిగా విషాదం నెలకొంది. పెళ్లి కార్డులు పంచేందుకు వెళ్తుండగా టిప్పర్ వాహనం కారు ను ఢీకొనడంతో యువకుడు తీవ్రంగా గాయపడిన ఘటన చేవెళ్ల మండలం దామరగిద్ద రెవెన్యూ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. వికారా బాద్ జిల్లా పూడూరు మండలం కండ్లపల్లి గ్రామానికి చెందిన పట్టేల్ ప్రవీణ్‌కు ఈ నెల 5న పెళ్లి ఉంది. ఈ నేపథ్యంలో కార్డులు అందజేయడానికి చేవెళ్లకు వస్తున్న సమయంలో దామరగిద్ద పెట్రోల్ బంక్ సమీపంలో టిప్పర్ ఢీకొట్టింది. ఈ ప్రమా దంలో ప్రవీణ్ చేతి విరిగిపోయి, తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన ప్రవీణ్‌ను వెంటనే స్థానికులు చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అతని పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు సమాచారం. ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉండగా, చేవెళ్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## రంగుల సంబరాల్లో ప్రజలతో కలిసిన మొయినాబాద్ వైస్ చైర్మన్ గరుకు రాజు ముదిరాజ్

**- చిలుకూరు 1వ వర్డ్ కౌన్సిలర్ చదువు శ్రీలత రాంమచందర్ ముదిరాజ్**

**- చిలుకూరులో ఘనంగా హోలీ వేడుకలు**



**మొయినాబాద్ : మార్చ్ 03 (ప్రజా జ్యోతి):** హోలీ పండుగ సందర్భంగా మొయినాబాద్ వైస్ చైర్మన్ గరుకు రాజు ముదిరాజ్ చిలుకూరు 1వ వార్డ్ కౌన్సిలర్ చదువు శ్రీలత రాంమచందర్ ముదిరాజ్‌తో కలిసి వార్డు ప్రజల మధ్య రంగుల సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు, ప్రజలు పరస్పరం రంగులు చల్లి హోలీ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఉత్సాహంగా వేడుకలు జరుపుకున్నారు.వైస్ చైర్మన్ గరుగు రాజు ముదిరాజ్ మాట్లాడుతూ ...పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ఇలాంటి వేడుకలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. ప్రజలందరూ సోదరభావంతో కలిసి పండుగలు జరుపుకోవడం సమాజానికి మంచి సందేశమని పేర్కొన్నారు.కౌన్సిలర్ చదువు శ్రీలత రాంమచందర్ ముదిరాజ్ మాట్లాడుతూ వార్డు అభివృద్ధి కోసం ప్రజల సహకారం ఎప్పుడూ అవసరమని, ప్రతి పండుగను ప్రజలతో కలిసి జరుపుకోవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళలు, యువత, పెద్దలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. సంగీతం, నృత్యాలతో వాతావరణం ఉల్లాసంగా మారింది. చిన్నారులు రంగులతో ఆడుతూ ఆనందాన్ని పంచుకున్నారు. శాంతి భద్రతలను కాపాడుతూ పండుగను ఆనందంగా చిలుకూరులో జరుపుకున్నారు,



# ఉరివేసుకుని యువకుడు మృతి

**పరిగి, మార్చి 03 (ప్రజాజ్యోతి):** పరిగి పట్టణంలోని బీసీ స్మశానవాటిక సమీపంలో మర్రిచెట్టుకు ఉరివేసుకుని ఓ యువకుడు మృతి చెందిన సంఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది.పోలీసుల వివరాల ప్రకారం... పాశం బండా తండా అనుబంధ గ్రామమైన మైలారంకు చెందిన కాట్రావత్ పారు బాయి (46) భర్త పాండు మూడు సంవత్సరాల క్రితం మరణించగా, ఆమె తన పిల్లలతో కలిసి హైదరాబాద్‌లో కూలీ పని చేసుకుంటూ జీవిస్తోంది.ఇదే సమయంలో ఆమె కుమారుడు కట్రావత్ దీపక్ (23) కూడా కూలీ పనులు చేసుకుంటూ ఉండేవాడు. ఆరు రోజుల క్రితం పరిగిలో ఉన్న తన అక్క ఇంటికి వచ్చిన దీపక్, అక్కడే ఉన్నాడు.మంగళవారం మార్చి 3న పారు బాయి హైదరాబాద్‌లో ఉండగా, ఆమె బంధువు కట్రావత్ అర్జున్ ఫోన్ చేసి, పరిగి బస్ స్టాండ్ సమీపంలోని బీసీ స్మశానవాటిక వద్ద మర్రిచెట్టుకు ఉరివేసుకుని దీపక్ ఆత్మహత్య చేసుకున్నాడని సమాచారం ఇచ్చాడు.వెంటనే పారు బాయి పరిగికి చేరుకుని తన కుమారుడు మృతదేహాన్ని గుర్తించారు. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# జిల్లా ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు

### - డాక్టర్ మెతుకు ఆనంద్





**వికారాబాద్, మార్చి 03 (ప్రజా జ్యోతి):** హోలీ పండుగను పురస్కరించుకొని వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ నివాసంలో ఉత్సాహభరిత వాతావరణంలో సంబరాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ నాయకులు, డాక్టర్లు తో పాటు చిన్నారులు పాల్గొని రంగులు పూసుకుంటూ ఆనందంగా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ, హోలీ పండుగలో వాడే విభిన్న రంగుల్లా వికారాబాద్ జిల్లా, ముఖ్యంగా వికారాబాద్ నియోజకవర్గ ప్రజల జీవితాలు సుఖసంతోషాలతో కళకళలాడాలని ఆకాంక్షించారు. సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం పెంపొందించేందుకు పండుగలు మంచి వేదికలని ఆయన పేర్కొన్నారు. పండుగ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ముగిశాయి.

# మో మిన్ పేట్ మండలం లో ఘనంగా హోలీ సంబరాలు



**మోమిన్ పేట్ మార్చ్ 3 (ప్రజా జ్యోతి)** మోమిన్ పేట్ మండలం లో హోలీ పండుగ ను గ్రామస్తులు ఆనందోత్సవాలతో జరుపుకున్నారు యువత పిల్లలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ సంబరాలు చేసుకున్నారు డీజే పాటలతో నృత్యాలు చేస్తూ గ్రామంలో ఉత్సవ భరిత వాతావరణం నెలకొంది గ్రామస్తులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ పండుగ ఆనందాన్ని పంచుకున్నారు హోలీ పండుగను రంగుల పండుగగా పిలుస్తారు ఈ పండుగ వసంత రుతు ప్రారంభానికి సూచిస్తూ స్నేహం ఆనందం ఐక్యతకు ప్రతీకంగా జరుపుకుంటారు ఈ సందర్భంగా ప్రజలు రంగులు చల్లుకొని పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు యువకులు మహిళలు పాల్గొని గ్రామంలో ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు .

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా హోలీ వేడుకలు

### - రంగులలో సందడి చేసిన జిల్లా ఎస్పీ స్నేహమేహ్రా







**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 3 (ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం హోలీ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా కుటుంబ సభ్యులతో కలిసి హాజరై రంగుల సందడిలో పాల్గొన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది, హోం గార్డులు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమం స్నేహభావం, ఐక్యతను ప్రతిబింబించింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, "మంచి చెడుపై గెలుపును సూచించే హోలీ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందం, కొత్త ఆశలను నింపాలి" అని శుభాకాంక్షలు తెలిపారు. విధుల్లో నిరంతరం నిమగ్నమై ఉండే పోలీస్ సిబ్బందికి ఇటువంటి వేడుకలు మానసిక ఉల్లాసాన్ని అందించి పరస్పర బంధాన్ని మరింత బలపరుస్తాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ఏఆర్ డీఎస్పీ వీరేష్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్.ఐలు, ఆర్ఎస్ఐలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పరిగి పట్టణంలో అంగరంగ వైభవంగా హోలీ సంబరాలు





**పరిగి, మార్చి 03 (ప్రజా జ్యోతి):** రంగుల హోలీ పండుగను పరిగి పట్టణంలో యువకులు, పట్టణ ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. సోమవారం రాత్రి సంప్రదాయబద్ధంగా బాలాజీ నగర్, మల్కాపూర్ తోపాటు పలు కాలనీలలో కాముని దహనం కార్యక్రమాన్ని నిర్వహించగా, మంగళవారం ఉదయం నుంచే పట్టణం మొత్తం రంగుల సందడితో కళకళలాడింది. మధ్యాహ్నం ఒంటి గంట వరకు చిన్నారులు, యువకులు, మహిళలు, వృద్ధులు ఇలా ప్రతి వయస్సు వారూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ, హోలీ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. ప్రధాన వీధులు, కాలనీలు రంగుల మేళవింపుతో నిండిపోయాయి. అయ్యప్ప కాలనీలోయువత ప్రత్యేకంగా ఆటపాటలతో ఉత్సాహాన్ని రెట్టింపు చేశారు. చిన్నారులు పిచికారీలతో రంగులు చల్లుకుంటూ సందడి చేశారు. పెద్దలు పరస్పరం పలకరించుకుని పండుగను ఆనందంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి తోపాటు పలువురు రాజకీయ నాయకులు పట్టణ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజంలో ఐక్యత, స్నేహభావం పెంపొందాలని ఆకాంక్షిస్తూ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. స్నేహభావం, ఐక్యతకు ప్రతీకగా నిలిచే హోలీ పండుగను ఈసారి కూడా పరిగి పట్టణ ప్రజలు సఖ్యతతో, సామరస్యంతో జరుపుకోవడం విశేషం. రంగుల హోలీ పండుగ పరిగి పట్టణంలో ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.